సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,22 నవంబర్ 2024 8 పేజీలు

## ఏపీ పీఏసీ చైర్మన్‌గా పులపర్తి రామాంజనేయులు ?

### - వైసీపీకి తగిన సంఖ్యాబలం లేకపోవడంతో జనసేనకు ఛాన్స్



**అమరావతి/భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎపి పబ్లిక్ అకౌంట్ చైర్మన్‌గా ఎన్నిక కావడం లాంఛనమే .ఆయన గురువారం అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు.పులవర్తి పేరును ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.ఆయన అభిప్రాయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు ఆంగికరించారు.అసెంబ్లీలో వైసీపీకి తగిన సంఖ్యాబలం లేకపోవడంతో జనసేనకు ఛాన్స్ దక్కింది. వైసిపి నుండి నామినేషన్‌లు దాఖలు కావడంతో ఎన్నిక అనివార్యం అయింది. అయినప్పటికి పులవర్తి ఎన్నిక తథ్యం కానుంది. శుక్రవారం ఎన్నిక జరగనుంది. ఆయన గెలుపు గురించి అధికారిక ప్రకటన వెలువడడమే మిగిలింది.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

# సర్వం సిద్ధం

### - ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా ప్రత్యేక దృష్టి
### - ఓటర్లను ప్రభావితం చేసే చర్యలపై నిఘా పెట్టాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో డిసెంబర్, 5వ తేదీన నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్‌తో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు డిసెంబర్, 5వ తేదీన జిల్లాలోని 20 పోలింగ్ కేంద్రాలలో జరుగుతాయన్నారు.ఓట్ల లెక్కింపు డిసెంబర్, 9వ తేదీన జరుగుతుందని, 12వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ సమయంలో జిల్లాలో ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు జరగకుండా అధికారులు చూడాలన్నారు.జిల్లాలో ఉపాధ్యాయ నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు 2,605 మంది ఓటర్లు ఉన్నారని, 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

- తరువాయి 2లో..

### మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన

## గుడాల గోపి,గూడూరు ఉమా బాల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** వైఎస్‌ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా పాలకొల్లు నియోజక వర్గ వైసీపీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాల రావు, వైసిపి నాయకురాలు గూడూరి ఉమాబాల కలిసి కరచాలనం చేశారు, వీరిని యోగక్షేమాలు పార్టీ కార్యచరణపై మాట్లాడినట్టు తెలిసింది.

## కేంద్ర మంత్రి వర్మకు పితృ వియోగం



**హైదారాబాద్/భీమవరం,మేజర్ న్యూస్ :** కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తండ్రి భూపతి రాజు సూర్యనారాయణ రాజు అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదారాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో గురువారంసాయంత్రం మృతి చెందారు. ఆయన వయసు 91 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు కలరు. వీరు సాంఘిక సంక్షేమ శాఖలో జిల్లా అధికారిగా పని చేసి పదవీ విరమణ చేశారు. వీరి తండ్రి భూపతిరాజు బాపిరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం కూడా గడిపారు.

భూపతిరాజు సూర్యనారాయణ రాజు భౌతిక కాయం శుక్రవారం ఉదయం భీమవరంలో వారి స్వగృహం నందు దర్శనార్థం ఉంచి, మధ్యాహ్నం ఒంటిగంటకు అంత్రిమయాత్రగా భీమవరం టూ టౌన్‌లో బలుసుమూడి మోక్షధానంలో అంత్యక్రియలు నిర్వహించుతారని కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు.

### బ్యాంకుల వద్ద

## భద్రత,సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు

### - బ్యాంక్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో గురువారం వివిధ బ్యాంకు అధికారులతో బ్యాంక్‌ల వద్ద భద్రత, సైబర్ క్రైమ్ నేరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి బ్యాంక్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంకు అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మామూలుగా జరిగేనేరాలలో ముద్దాయిల అనువాదులను నేర స్థలంలో విడిచిపెట్టడానికి ఎక్కువగా అవకాశాలుఉంటాయని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే సమయాలలో సైబర్ నేరగాళ్లుఎక్కడ నుంచి వారు నేరాలు చేస్తున్నారు అని చెప్పి తెలుసుకోవడం చాలాకష్టంగా ఉందని వివరించారు. సైబర్ నేరగాళ్లకు కొన్ని బ్యాంకులు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లుగా పోలీసు వారి దర్యాప్తుల్లో తేలిందని ఎస్పీ తెలిపారు.నేరం జరిగిన తర్వాత బాధపడే కంటే నేరం జరగకుండా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలు నేరగాళ్లు ఇతర రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు పాల్పడినటు వంటి వారు మన రాష్ట్రాల్లో ఉన్న బ్యాంకులో

- తరువాయి 2లో..

## ప్రభుత్వ వైద్యులు బాధ్యతాయుతంగా

## విధులు నిర్వహించాలి..

### - గర్భిణి,ప్రసూతి స్త్రీలు మరణిస్తే తీవ్రమైన చర్యలు
### - లక్ష్యాలు పూర్తి చేయలేకపోవడం సిగ్గు పడవలసిన అంశం






**భీమవరం,మేజర్‌న్యూస్:**ఏఒక్కరు అనారోగ్య కారణంగా అప్పులపాలు కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్యులు బాధ్యతాయుతంగా వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. గురువారం స్థానిక త్యాగరాజు కళ్యాణ మండపంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లాకలెక్టరు చదలవాడ నాగరాణి అధ్యక్షత వహించారు. మండలాలు వారీగా వైద్యఆరోగ్య, ఐసిడియస్ శాఖల పనితీరు టార్గెట్స్ ను సమీక్షించారు. టార్గెట్స్ పూర్తి అవ్వని మండలాలుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే నెలలో జరిగే సమావేశంలో టార్గెట్స్ పూర్తి చేయాలని, అలా పూర్తి చేయనివారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ టార్గెట్స్ ఇంత తక్కువగా ఉన్నను పూర్తి చేయలేకపోవడం సిగ్గుపడవలసిన అంశం అన్నారు.

- తరువాయి 2లో..

# బొండాడ వెంకట రాధారమణ గుప్తకు నివాళులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రసధుని సాహితీ సంస్థ, పాలకొల్లు రసధుని పూర్వ అధ్యక్షులు, దాత దివంగత బొండాడ వెంకట రాధారమణ గుప్త సంతాప సభను కొట్టి భాస్కర రావు అధ్యక్షతన స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ పాలకొల్లు నందు జరిగినది. ఆయన మాట్లాడుతూ 1994 జనవరిలో రాధారమణ గుప్త అధ్యక్షతన రసధుని( సాహిత్య సంస్థ)ఏర్పడిందని, ఆయన సహాయ సహకారాలతో గత 30 సంవత్సరాలుగా నిరంతర కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని అన్నారు. కోశాధికారి ఎర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ స్థానిక లైన్స్ ఐ హాస్పిటల్ ఈ రోజున ఎంతో ఉన్నత స్థితిలో ఉందని,ఎంతోమంది పేద రోగులకు సేవలందిస్తున్నదని దానికి కారణం శ్రీ గుప్త దాతృత్వమని అన్నారు. ఇంకనూ ఈ సభలో సీవీవీ సత్యనారాయణ మూర్తి, పేరిచర్ల సత్య ప్రతాప్ రాజు, వివి తిరుపతి రాజు, ఉన్నమట్ల కపర్ది, కోలాటి పెద్దిరాజు తదితరులు తమ సంతాపాన్ని తెలియజేశారు. గుప్తా కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాష్ట్ర మాలల కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన 'దాసరి'కి అభినందనలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు కి ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా వివిధ దళిత సంఘాల నాయకులు, 5వ డివిజన్ నాయకులు,కార్యకర్తలు నగర నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ పార్టీ గుర్తింపు ఇచ్చి రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గానికి మొదటిగా రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ తెచ్చినందుకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య కి,ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కి,జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుకి,నాకు అండగా ఉండి ప్రొత్సాహించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా చాకిరి శివనాగరాజు ఏకగ్రీవ ఎన్నిక



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** అగిరిపల్లి మండల సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా చాకిరి శివ నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల సిపిఎం పార్టీ 6వ మహాసభల సందర్భంగా బుధవారం స్థానిక కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో నిర్వహించిన మహాసభ సమావేశంలో ఆగిరిపల్లి మండల సిపిఎం పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా చాకిరి శివ నాగరాజు(నెక్కలం గొల్లగూడెం),కమిటీ సభ్యులుగా నైనావరపు ఉలక్కయ్య (ఆగిరిపల్లి),ఈపూరు రవీంద్ర (నెక్కలంగొల్లగూడెం), జంగం శౌరి(చిన్నాగిరిపల్లి), ఎం శుభకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, విద్యుత్ ట్రూ అఫ్ చార్జీలను తగ్గించాలని,లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచాలని,అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరారు.

## ఇసుక రీచ్‌ల నిర్వహణలో నిబంధనలు పాటించాలి - ఆర్డీఓ శ్రీకర్

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకం అమలులో నిబంధనలు పాటించాలని కోత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆత్రేయపురం పులిదిండి, నార్కెడిమిల్లి ఇసుక రీచులును పరిశీలించారు. రీచ్ నిర్వహణలో సిబ్బందికి, కాంట్రాక్టర్లుకు తగు సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. తహశీల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు, ఎస్సై ఎస్.రాము, ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.ఎ ెంకట్ రామన్, డిప్యూటి తహశీల్దార్ శ్రీరామ చంద్రమూర్తి, ఆర్ఐ యం.భాను, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇసుక ర్యాంపు కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ విద్యార్థుల విజ్ఞానయాత్ర

**పి.గన్నవరం, మేజర్‌న్యూస్ :** పి.గన్నవరం మండలం గల ఆక్స్ఫర్డ్ విద్యార్థులు సుమారు వంద మంది విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా మండలంలో గల పోలీస్ స్టేషన్, మండల తహసీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం , విధ్యుత్ సబ్ స్టేషన్, దేవాలయం, చర్చి, మసీద్ లను ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం నుంచే క్రమశిక్షణ, పెద్దలయందు గౌరవం, తల్లితండ్రులను ప్రేమించడం, మరియు విజ్ఞాన విషయములపై వారి యొక్క అమూల్యమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థ డైరెక్టర్లు ఆర్. గోపినాద్, పద్మావతి, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎపిఎన్జిజివో నూతన కమిటీ ఏర్పాటు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఎపి ఎన్జీజీవో సామర్లకోట తాలూకా నూతన కమిటీ ఎన్నిక సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు గుద్దాటి రామ మోహనరావు ఆదేశాలతో జరిగిన ఈ ఎన్నికకు పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షులు కుడిపూడి ప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎం సీతారామస్వామి, అసోసియేషన్ అధ్యక్షులు గా వైటి రామారావు, కార్యదర్శిగా ఎస్ శ్రీనివాస్, కోశాధికారిగా ఎ జేజేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా ఆర్ జెమీనా కుమారి, టి సత్యనారాయణ, పి చరణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా డి పీవిఎస్ శ్రీనివాస్, బి అనిల్ కుమార్, మహిళా సహాయ కార్యదర్శి గా డి రమాకుమారి లు ఎన్నికయ్యారు. కాగా నూతన కమిటీని అసోసియేషన్ సభ్యులు, నాయకులు ఘనంగా సత్కరించి అభినందించారు.

### అపార్ ఆధార్, జియో టేగింగ్‌పై డిఎల్పివో పరిశీలన

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట మండలంలో జరుగుతున్న అపార్ ఆధార్, జియో టాగింగ్ లపై డిఎల్పివో పివాసుదేవరావు ఆరా తీశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి గురువారం ఆయన విచ్చేసారు. ఎంపీడీఓ, సిబ్బంది, ఎంఈవో సిబ్బందితో సమీ క్ష సమావేశం నిర్వహించారు. అలాగే మండలంలో ఎన్పిసిఐ హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ హిమామహేశ్వరిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంఈవో,ఎంపీడివో సిబ్బంది పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ సిగ్నల్ పాయింట్ క్రమబద్ధీకరించండి



**ఏలూరు, మేజర్‌న్యూస్:** నగరంలో పాత బస్టాండ్ వద్ద గల సిగ్నల్ పాయింట్ క్రమబద్ధీకరించాలని కోరుతూ ఏలూరు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ లక్ష్మణరావు కి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా కమిటీ తరఫున చక్రాల అమర్ కుమార్, జే గోపి, అడ్డాల రాజు (నాని) వినతి పత్రాన్ని అందజేశారు. పాత బస్టాండ్ వద్ద గల సిగ్నల్ పాయింట్ జీబ్రా లైన్, స్టాఫ్ లైన్ మధ్య దూరం దాదాపు 20 మీటర్లు ఉండడంతో వాహనదారులు గమనించకుండా ఇ-చలానాలకు బలైపోతున్నారని తెలిపారు. పాత బస్టాండ్ సిగ్నల్ పాయింట్ వద్ద ఉన్న జీబ్రా లైన్, స్టాప్ లైన్ మరియు సీసీ కెమెరాలు క్రమబద్ధీకరించి వాహనదారుల ఇ-చలానాల నుండి విముక్తి కల్పించాలని కోరారు. ఏలూరు నగరంలో దాదాపు 6000 మంది ఆటో డ్రైవర్లు ఇ-చలానాలు బాధితులుగా ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తెలంగాణ తరహాలో ఇ-చలానాలకు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా నామమాత్రపు రుసుముకు ఇ-చలానాలను రద్దు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ఎస్ లక్ష్మణరావు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటిపేజి తరువాయి

చేయడం జరిగిందన్నారు. పోలింగ్ 5వ తేదీ ఉదయం8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు 144 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పరిచే చర్యలు ఎక్కడా జరగకుండా చర్యలు తీసుకోవాలని,ఎక్కడైనా ఓటర్లను ప్రలోభపరిచే చర్యలను గుర్తిస్తే వెంటనే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. పోలింగ్ నకు 48 గంటల ముందు నుండి మద్యం అమ్మకాలు నిలిపివేయాలన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూజిల్లాలో ఉపాధ్యాయ నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఎటువంటి శాంతి భద్రతలకు ఎటువంటి సమస్య రాకుండా పూర్తిస్థాయిలోబందోబస్త్ఏర్పాట్లు చేశామన్నారు. అనధికార వ్యక్తులు పోలింగ్ బూత్ లోనికి వెళ్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత 10 సంవత్సరాలలో ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు సమస్యలు కలిగించిన వారిని గుర్తించి,వారి కదలికలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.సమావేశంలోడిఆర్ఓ వి.విశ్వే శ్వరరావు,ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్,వాణి, ఎం.వి.రమణ, ఎల్డిఎమ్ నీలాద్రి,డీఆర్డీఏ పీడీ విజయ రాజు, జిల్లా పంచాయతీ అధికారి అనరాధ, ప్రభృతులు పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద భద్రత,సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు

మొదటిపేజి తరువాయి

అకౌంట్లకు ట్రాన్సాక్షన్లు చేస్తున్నట్లుగా తమదర్యాప్తులో వెల్లడైందని వివరించారు.సైబర్ నేరాలకు పాల్పడిన వ్యక్తుల బ్యాంక్ అకౌంట్లను ఎక్కడైనా ఫ్రీజింగ్ చేశారా? వృద్ధులకు బ్యాంక్ అకౌంట్‌లను మార్చడంగాని లేదా వారి అకౌంట్లోను ట్రాన్సాక్షన్లో జరిగే సమయంలో వారికి సహాయం అందించాలని కోరారు. సైబర్ నేరాలఅవగాహన కొరకు పోలీసువారు రూపొందించిన పోస్టర్లను ప్రజలకు కనిపించే విధంగా ఉంచాలని,ఏటీఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టంగా తీసుకోవాలని, ఏటీఎం కేంద్రాల వద్ద సీసీ టీవీలు పనిచేస్తున్నా యా? లేదా? అనే విషయాలపై పర్యవేక్షణ ఉంచుకోవాలని కోరారు. సైబర్ నేరాలకు గురైన వారు వెను వెంటనే 1930వారికి సమాచారంఅందిస్తే బాధితులకు న్యాయం చేకూరుస్తారనే అవగాహనను ప్రజలకు కల్పించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ జన సంచారం ఏలూరులో ఎక్కువగా బ్యాంకుల వద్ద జరిగిందని,ఈ మధ్య కాలంలో బ్యాంకులలో వారి సంచారం జరుగుతున్నట్లుగా సమాచారం ఉన్నదానిపై నిఘా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్,పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, నూజివీడు డిఎస్పి వివిఎన్‌బి ప్రసాద్ ,ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వై వి రమణ, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకట రాజ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

మొదటిపేజి తరువాయి

తొలిదశలోమంచి వైద్య సేవలు అందిస్తే హైరిస్క్ స్థాయికిరాదని ఒక్క కేసుకూడ మరణానికి దారి తీయదన్నారు. మూడు ఏళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలను కూడా నేర్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రులకు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు మాత్రమే వైద్య సేవలు కోసం వస్తారని, ఆప్యాయంగా పలకరిస్తే వారికి సగం జబ్బు నయమవు తుందన్నారు. మరల వారు వైద్య సేవలకు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని అప్పుడే ప్రజలకు నమ్మకం, గౌరవం కలిగి ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్య సేవలు కొరకు ప్రజలు సంఖ్య పెరుగుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.డి.మహేశ్వర రావు,జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.దేవ సుధాలక్ష్మి, జిల్లా ఇన్చార్జ్ మలేరియా అధికారి డా.యం.గులాభ్ రాజ కుమార్,ఎన్టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటరు డా.యస్.కీర్తి కిరణ్, వైద్యాధికారులు, అంగన్వాడీ సిడిపివోలు, సూపర్వైజర్లు, జిల్లా ప్రజారోగ్య నర్సింగు అధికారి జి.వెంకటరత్నం, జిల్లా ప్రోగ్రామ్ అధికారి సి.హెచ్.ధనలక్ష్మి,జిల్లా హెల్త్ ఎడ్యుకేటరు వి.యస్.ఆర్. కళ్యాణి కుమారి, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడియస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛాంబర్స్ సెక్రటరీ రామరాజు జన్మదిన వేడుకలు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక బి.ఆర్ఆర్అండ్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో సెక్రటరీ కలిదిండి రామరాజు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. రామరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని రక్త దానము ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా 26 మంది విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. 22 మంది కళాశాల విద్యార్థులు రక్తదానం చేయడం జరిగినది. అలాగే 30 మంది విద్యార్థులకు యూనిఫార్మ్ పంపిణీ చేయడం జరిగింది.కళాశాల అధ్యాపక బృందం కళాశాలలో పనిచేస్తున్న ఆయాలకు చీరలు పంపిణీ చేశారు,కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహ రావు మాట్లాడుతూ రామరాజు స్నేహశీలి,ప్రముఖ ఆడిటర్ దార్శిని కుడని,కళాశాల అభివృద్ధిలో కీలకమైన భూమికను నిర్వహిస్తున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రామరాజు ఆధ్వర్యంలో ఛాంబర్స్ కళాశాల అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉన్నదని అన్నారు. ఈకార్యక్రమంలో పాలకొల్లు రాజా వల్లి రాధా రమణ లైన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది,పాలకొల్లు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలోని రక్తదాన శిబిర నిర్వాహకులు,కళాశాల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఏబీఎన్ మూర్తి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ రాంబాబు,రాధా మాధవి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫెమినా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** విద్యార్థులు క్రీడలలో ప్రత్యేక ఆసక్తి కలిగి ఉండాలని, పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాచేపల్లి ఉమ అన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు శారీరక దారుఢ్యం మెరుగు పరుచు కోవచ్చని ఆమె సూచించారు. గురువారం పాలకొల్లు జివిఎస్వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పాలకొల్లు ఫెమినా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసే కార్యక్రమం హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ మాట్లాడుతూ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, పాఠశాల విద్యార్థులలో ప్రతిభా పాటవాలను పెంపొందించేలా అవిరళ కృషి చేస్తున్న పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాయపూడి భవానీప్రసాద్ మాష్టారు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఫెమినా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మాచేపల్లి ఉమ,సెక్రటరీ ఇమ్మిడి లలిత,క్లబ్‌సభ్యులు నంబూరి భాగ్యలక్ష్మి, కంచర్ల సుశీల,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# నేడు భక్తులకు అందుబాటులో సహస్ర దీపాలంకరణ సేవ



**ద్వారక తిరు మల,మేజర్ న్యూస్:** ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం చిన్న వెం కన్న ఆలయం పడమర గోపురం ఎదురుగా నూతనముగా ప్రారంభించిన సహస్ర దీపాల ంకరణ సేవ అత్యంత దేదీప్య మానముగా నిర్వహించినట్లు ఆలయ ఈవో డివి సత్యనారాయణమూర్తి తెలిపారు.ప్రతి శనివారం సాయంత్రం ఏడు గంటలకు సహస్ర దీపాలం కరణలో పాల్గొనే భక్తులు 500రూపాయలు రుసుము చెల్లించి పాల్గొన భక్తులకు కండువా, రవిక ,పసుపు, కుంకుమ,పటిక బెల్లం చిప్స్ అందజేయనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. అలాగే శాశ్విత సహస్ర దీపాలంకరణ సేవకు 5వేల రూపాయలు చెల్లించిన భక్తులకు సంవత్స రంలో ఒక శనివారం సహస్ర దీపాలంకరణ ఉత్సవంలో పాల్గొనవచ్చునని తెలిపారు.

# ఏలూరు జిల్లా సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

## ఎ.రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి




**ఏలూరు,మేజర్‌న్యూస్:** సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభలు డిసెంబర్ 13,14,15 తేదీల్లో బుట్టాయిగూడెంలో జరుగున్నాయని, ఈ మహాసభల నిర్వహణకు, జయప్రదం చేయడానికి ఏలూరు జిల్లా ప్రజలు, ముఖ్యంగా ఏజన్సీ ప్రాంత ప్రజలు సహాయ, సహకారాలు అందించాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా గురువారం స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, ఆర్. లింగరాజు, పి. కిషోర్లు పాల్గొని మాట్లాడారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ప్రతీ మూడు ఏండ్లకు ఒకసారి జరిగే సిపిఎం మహాసభల నేపథ్యంలో 2024 డిసెంబర్ 13,14,15 తేదీల్లో సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభలు ఏలూరు జిల్లాలోని భూ పోరాటాలకు నిలయమైన ఏజన్సీ ప్రాంతం బుట్టాయిగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు.ఈ మహాసభలు ప్రారంభ రోజు 13వ తేదీన బుట్టాయిగూడెంలో భారీ ప్రదర్శన – బహిరంగ సభ నిర్వహిస్తామని, 14,15 తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుందని వివరించారు. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, కామ్రేడ్ మంతెన సీతారాం, ఇతర నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ మహాసభలో జిల్లాలో సిపిఎం పార్టీగా గత 3 ఏళ్ళుగా సాగించిన ప్రజా పోరాటాలు, ఉద్యమాలు తదితర అంశాలపై సమీక్ష చేసుకొని రానున్న 3 ఏళ్ళకు సిపిఎం పార్టీ ప్రణాళిక, కర్తవ్యాలను రూపొందించు కుంటామన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ మహాసభల్లో కేవలం ప్రజా సమస్యలపై పోరాటాలే కాకుండా, జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వాలపై వత్తిడి చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తుందని ప్రకటించారు. ఈ విలేఖర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుపి.కిషోర్, డి.ఎన్.వి.డి ప్రసాద్, ఆర్. లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సబ్సిడీ బకాయిలు రైతులకు చెల్లించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆయిల్ పామ్, కోకో తదితర మొక్కలు, దొండ పందిళ్ళు, ఇతర ఉద్యాన పంటల సబ్సిడీ బకాయిలు నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతులకు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కోరారు. గురువారం ఏలూరులోని జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం హాలులో ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రామ్మోహన్‌కు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ బకాయిలు చెల్లించక పోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆయిల్ పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. అయితే రైతులకు అధిక దిగుబడులు వచ్చే ఆయిల్ పామ్ విత్తనాలను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# నిత్యాన్నదానానికి రూ.1 లక్ష విరాళం




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్నవెంకన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు నేరేడుమిల్లు వాస్తవ్యులు వెంకట సత్యనారాయణ రాజు రూ.1 లక్ష విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందించారు.దాతకు ఆలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం నిత్యాన్నదాన్న పత్రాలను, స్వామివారి ప్రసాదాలను దాతకు అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి అభినందించారు.

## క్షీరా రామలింగేశ్వర స్వామి బంగారం, వెండి తనిఖీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం, నందు జే.ఈ.ఓ విల్లా పల్లంరాజు బంగారం వెండి తనిఖీ చేశారు, ఇటీవల బదిలీపై వెళ్లిన కార్యనిర్వాహణాధికారి ఏళ్ల సూర్యనారాయణ,నుండి ప్రస్తుతం పనిచేయుచున్న కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్‌కి బంగారం వెండి వస్తువులను అప్పగించడం జరిగినది.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకాతిరుమల సబ్ స్టేషన్ లో మరమ్మతులు కారణంగా చెట్లు నరికే కారణంగా నేడు 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు కరెంటుకి అంతరాయం ఏర్పడుతుందని దాని ఎలక్ట్రికల్ ఏఈకేఎం అంబేద్కర్ ఒక ప్రకటనలోతెలిపారు. ద్వారకాతిరుమల, కొమ్ముగూడెం,లక్ష్మీపురం, కొత్తగూడెం,రామసింగవరం, కోడిగుడెం,సాయం పాలెం, వెంకట కృష్ణాపురం,గ్రామాలకి కరెంటు సరఫరాలో అంతరాయం కలుగును అని ఆయన తెలియజేశారు. కనుక వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పెండింగ్ కేసులు పరిష్కరించాలి






**– పాలకోడేరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నయీం అస్మి**

**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** పాలకోడేరు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి. పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ,విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్టేషన్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలుతీసుకోవాలి.డ్రంకన్‌డ్రైవ్,రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లోఅవగాహన సదస్సులు నిర్వహించాలి. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు,174సిఆర్‌పిసి తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితులఅరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. స్టేషన్‌లోని క్రైమ్ రికార్డ్స్ ను,కేసు డైరీ,రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేం దుకు అధికారులకు తగు సూచనలు చేసారు.

అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బందికి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్య లను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమవరం డిఎస్పి రావూరి గణేష్ జయసూర్య, భీమవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, పాలకోడేరు ఎస్సై ఎం.రవివర్మ,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి సిఎం సహాయనిధి

**– రూ.4.50 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** క్యాన్సర్‌తో బాధపడుతున్న మహిళకు చేదోడుగా ఉండి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఖంభంపాటి సత్యవతి గత కొంతకాలంగా కెన్సర్‌వ్యాధి బారినపడి బాధపడుతున్నారు.

వారికి ఆపరేషన్ చేయించుకోవడానికి సీఎం సహాయ నిధి(ఎల్‌ఓసి) ద్వారా 4లక్షల యాభై వేల రూపాయల చెక్కును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కుటుంబ సభ్యులకు అందించినట్లు తెలిపారు. తాము కష్టాల్లో ఉన్నామని తెలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్న చిర్రి బాలరాజుకు కృతజ్ఞతలు తెలుపుతు రుణపడి ఉంటామని బాదిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న వారిని గుర్తించి వారికి అన్ని వేళల్లో అండగా ఉంటున్న ఎమ్మెల్యేకు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రబీలో సాగు నీటికి,వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

**– మహాశివరాత్రి సందర్భంగా బలివే పుణ్యక్షేత్రానికి నీటి సరఫరా**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో రానున్న రబీసీజన్‌లో సాగునీటికి, వేసవిలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఏలూరు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో రానున్న రబీ సీజన్లో పశ్చిమ డెల్టా ఆయకట్టు పరిధిలో 82వేల 251ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.రబీ సీజన్లో గోదావరిపశ్చిమడెల్టా ఆయకట్టుకు, జిల్లాలో త్రాగునీటిఅవసరాలకు 91.35 టిఎంసిల అవసరం అవుతుందని అంచనా కాగా,68.40 టిఎంసీలు లభ్యత ఉంటుందని అంచనా వేశామని,మిగిలిన నీటిని సీలేరు, ఇతర నీటి వనరుల ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. రబీ పంకు సాగునీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని పక్కాగా అమలు చేయాలన్నారు. పశ్చిమ డెల్టా ఆయకట్టు పరిధిలోని కాలువలకు 2025, ఏప్రిల్, 15వ తేదీన కాలువలు మూసివేయాలని,తిరిగి వచ్చే ఎడది జూన్,1వ తేదీన కాలువలకు నీటిని విడుదల చేయాలని సమావేశం తీర్మానించిందన్నారు. గోదావరిలో నీటి లభ్యత ననుసరించి పోలవరం, గూటాల, ఎర్రకాలువ ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు విడుదల చేస్తామన్నారు. మహాశివరాత్రి సందర్భంగా బలివే పుణ్యక్షేత్రంనకు తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ నుండి 50ఎంసీఎఫ్ టి నీటిని 5 రోజుల పాటు సరఫరా చేయాలనీ నిర్ణయించామన్నారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేవప్రకాష్,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాథబాబు, మత్స్యశాఖ జెడి నాగలింగాచార్యులు, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## రాజీవ్ రంజన్ కమిషన్ రద్దుచేసి కులగణన చేపట్టాలి

**– మాల న్యాయ పోరాట సమితి నిరసన**




**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమీషన్‌ను రద్దుచేసి కులగణన చేపట్టాలని కోరుతూ మాల న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం దగ్గర ధర్నానిర్వహించారు. అనంతరం సమితి నియోజకవర్గ అధ్యక్షులు సోడ దాసి శ్రీధర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం రాష్ట్రం, జిల్లా యూనిట్ గా తీసుకుని కుల గణన చేపట్టటం చట్టవిరుద్ధమన్నారు. 2021లో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన కుల జనాభా వివరాలను ఇప్పటివరకు ప్రకటించలేదని ఆ వివరాలు ప్రకటించిన అనంతరం కుల గణన చేపట్టాలన్నారు. క్రిమిలేయర్ ముసుగులో ఎస్సీ రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వంత పాడుతుందన్నారు. అనంతరం వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలోవర్ధనపు ఎంపీపీ మైలాబత్తుల సోనీ, మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, కౌన్సిలర్లు జిల్లెల్ల దిలీప్,ఆడిదల శరత్, వర్ధనపు యేసు రత్నం, మైల బత్తుల శ్రీను,గోరింకల దీన మనస్సు, నల్లి బుల్లిరాజు, గోరింకల వినోద్,నల్లి రాజేష్, మైలాబత్తుల ప్రభాకర్, బత్తుల రాహుల్, జిల్లెల్ల అజయ్, బొల్ల వరపు విజయభాస్కర్, మైల బత్తుల వసంత్,పీతల మనోహర్,ఇంజేటి కుమార్ స్వామి, గోరింకల వినోద్,వర్ధనపు సుధాకర్,పడమటి రాజు,నేల రవికుమార్,పిల్లి ప్రదీప్,నేతల రమేష్,చిలకపాటి జోసెప్తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్, తాగునీటిని పరిశీలించిన కమీషనర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానిక14వ వార్డులో డంపింగ్ యార్డ్ నందు లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ మిషన్ ను మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య గురువారం పరిశీలించారు. వార్డులో త్రాగునీరు పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు కమీషనర్‌ను కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ కొప్పాడ కృష్ణవేణి,డి.ఈ ప్రవీణ్ చంద్ర, ఏ.ఈ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నాసాకు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థులు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** నాసాకు శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం అమెరికా స్పేస్ ఆర్గనైజేషన్ నిర్వహించే ఎన్ఎస్ఎస్ సెటిల్మెంట్ ప్రోగ్రాంకి భీమడోలు శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపికయ్యారు,ఎంపికైన విద్యార్థులను ప్రసర్శిస్తూ నిర్వహించే అభినంద సభకు ముఖ్య అతిథిగా భీమడోలు ఏరియా హాస్పిటల్ సిఎఎస్ డాక్టర్ పి.అశ్విని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.సోహిని మాట్లాడుతూ, విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసే ఇటువంటి కార్యక్రమాలు అవసరమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు ,నాసా ఇంచార్జ్ రమా జ్యోతి, పాఠశాల డీన్ భార్గవ్ కిరణ్, ఏవో ముఖేష్,ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాభి నందనలు తెలియజేశారు.

# మున్సిపల్ పారిశుధ్ధ్య కార్మికుల,కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

**– త్వరలో వారికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్ధ్య కార్మికులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో కార్పొరేషన్ పరంగా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అదేవిధంగా వారి అప్పులు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు బ్యాంకర్స్‌తో మాట్లాడడం జరిగిందని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,కమిషనర్ ఏ.భాను ప్రతాప్, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడారు. మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి 13 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన 2 ట్రాక్టర్లను మేయర్ నూర్జహాన్ పెదబాబు జండా ఊపి ప్రారంభించారు. పారిశుధ్ధ్య పనికి కావలసిన ట్రాక్టర్లు, పుష్కార్ట్స్, కంపాక్టర్లుమొదలగునవి త్వరలో సమకూర్చుకుంటున్నామనీ మేయర్ నూర్జహాన్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉచిత వైద్య చికిత్సలు పొందేందుకు సుమారు 600 మందికి ఈఎస్ఐ కార్డులు అందజేశారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా సెప్టెంబర్ నెలలో ఏలూరు కార్పొరేషన్ నుండి పారిశుధ్ధ్య కార్మికులు 406 మంది విజయవాడ వెళ్లి వరద ప్రభావిత ప్రాంతాల్లో రేయింబవళ్లు సేవలందించారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించిన ఏలూరు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులు 140 మంది మహిళలకు 2 చీరలు బ్లౌజులు,266 మంది పురుషులకు 2 జతల ఫ్యాంటు షర్టు మేయర్ నూర్జహాన్ పెదబాబు చేతుల మీదుగా అందజేశారు. శాసనసభ్యులు బడేటి చంటి సూచనల మేరకు గురువారం నగరంలో ఉన్న పలు బ్యాంకర్స్ తో మాట్లాడి ఔట్సోర్సింగ్ సిబ్బందికి 5 లక్షల రూపాయల వరకు తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చి నెలవారి వాయిదా పద్ధతిలో చెల్లించుకునే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జీ.చంద్రయ్య, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, సూపర్నెండెంట్ షరాజుద్దీన్,కో–ఆప్షన్ సభ్యులు కొల్లేపల్లి రాజు,కార్పొరేటర్లు కర్రీ శ్రీనివాసరావు,బత్తిన విజయ్ కుమార్, ఇలియాస్ పాషా,దేవరకొండ శ్రీనివాసరావు,నున్న కిషోర్, ఈదుపల్లి పవన్,పాము శామ్యూల్ ఇతరులు పాల్గొన్నారు.

# ప్రేమిస్తున్నానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు : డీఎస్పీ శ్రీ వేద




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆడపిల్లలను మోసం చేసి, డబ్బు బంగారం కజేసి మోసం చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పట్టణానికి చెందిన చింతా నరసింహా స్వామి(బాబీ)పై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయగా 14 రోజుల రిమాండ్ విధించినట్టు డీఎస్పీ శ్రీ వేద తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రేమిస్తున్నా నని చెప్పేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇటువంటి వ్యక్తులను చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ రూరల్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన 57వ గ్రంధాలయా వారోత్సవాలు



**పాలకోడేరు మేజర్‌న్యూస్ :** శాఖ గ్రంధాలయం గొల్లల కోడేరులో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల విద్యశాఖ అధికారి ఏంవియన్ శివన్నారాయణ పాల్గొని ఈ సందర్భంగా అయన మాట్లాడుతు గ్రంధాలయంలో పుస్తకాలు పత్రికలు చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు గ్రంధాలయాల్లో ఏర్పాటు చేసిన పుస్తకం,ప్రదర్శన చిత్రలేకణం వ్యాసరచన జెనరల్ నాలెడ్జ్ మొదలగు అంశాలమీద విజేతలుగా గెలిచినా విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలోడాక్టర్ శ్రీరామ్ టి.వి.యస్ రాజు హై స్కూల్ హెచ్ ఎమ్ డి. సూరినారాయణ రాజు గ్రంధాలయం అధికారి జి. బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, బాలలు, యువతీ యువకులు తమ అలోచనలను పెంపొందించు కోవాలని శాఖా గంథ్రాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు ఉద్ఘోదించారు. కొయ్యలగూడెం శాఖా గంథ్రాలయ ఆవరణలో బుధవారం జరిగిన, వారోత్సల ముగింపు సందర్భంగా బహుమతి ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బలుసు నాగేశ్వరరావు, మానవత సంస్థ మండల అధ్యక్షుడు మాటూరి సుధీర్, ఉపాధ్యక్షుడు అనిపెద్ది రాధాకృష్ణ,సీనియర్ పాత్రికేయుడు సీతారామరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

లైబ్రేరియన్ యు.రాముడు కార్యక్రమానికి అధ్యక్షత వహించి వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పుర ప్రముఖులకు, విద్యార్థులకుధన్యవాదాలు తెలిపారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన బాల బాలికలకు అతిథులు బహుమతులు అందచేశారు.

# మారుతి సుజుకి గ్రామీణ మహొత్సవం ప్రారంభించిన చైర్ పర్సన్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్టీమర్ రోడ్డులో రెడ్డి అండ్ రెడ్డి వారి మారుతి గ్రామీణ మహొత్సవము ను మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుజుకిదాజిలింగ్ డిసైర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసాపురంలో ఇటువంటి షోరూం ప్రారంభించడం మధ్యతరగతి ప్రజలకు, కారు కొనాలనుకునే వారికి మంచి అవకాశం అని అన్నారు. కార్లు కొనుగోలు చేసేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా ఎంతో ఉపయోగపడుతుందని ఆమెఅన్నారు. ఈ కార్యక్రమంలో పెమ్మాడి మోహన్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



**నూజివీడు, మేజర్‌న్యూస్:** క్రైస్తవులకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చినందుకు టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సుసేన్ దేవ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. నూజివీడు పట్టణంలో ఆయన గురువారం మాట్లా డుతూ క్రైస్తవులకు 151 కోట్లు బడ్జెట్లో కేటాయించడం అభినందనీయమన్నారు. క్రిస్టియన్ భవన్‌కు 10 కోట్లు, స్మశాన వాటిక లకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. వివాహం జరిపే సర్టిఫికెట్లకు 3 నుండి 10 ఏళ్ల కాలపరిమితిగా పాస్టర్లకు అవకా శం కల్పించడం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. క్రైస్తవుల ఆర్థిక పురోభివృద్ధి కోసం కృషి చేస్తున్న కూటమి పాలనను ఎన్నటికీ మరువబోమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో క్రైస్తవులకు, దళిత వాడల అభివృద్ధి వేగవంతంగా కొనసాగ బోతోందని, అందుకోసం బృహత్తరమైన ప్రణాళికలు రచిస్తు న్నట్లు ఆయన వివరించారు. క్రైస్తవ సోదరుల పట్ల చూపుతున్న ఆదరాభిమానాలకు ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుతామని అయన అన్నారు.

# పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్

**– జిల్లా ఖజానా, లెక్కల శాఖాధికారి టి.కృష్ణ**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా నందలి సర్వీస్ పెన్షనర్లు,కుటుంబ పెన్షనర్లు అందరూ తమ వార్షిక ధ్రువీకరణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) తమ పింఛను కొనసాగింపునకు ప్రతీ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 మధ్య సంబంధిత ఉప ఖజానా కార్యాలయమునకు సమర్పించాలని జిల్లా ఖజానా , లెక్కల శాఖాధికారి టి.కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్షిక ధ్రువీకరణ పత్రం జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా సంబంధిత ఉప ఖజానా కార్యాలయం నందుగాని, మీ సేవ కేంద్రాలు,బ్యాంకుల ద్వారా సమర్పించవచ్చన్నారు. పెన్షన్ దారులు తమ సొంత కంప్యూటర్ మరియు డివైజ్ ల నందు జీవన్ ప్రమాణ్ అప్లికేషన్ ఇన్ స్టాల్ చేసుకోవడం ద్వారా వారే స్వయంగా కూడా సమర్పించు కొనవచ్చునని తెలిపారు.

2025 సంవత్సరానికి చెందిన ఈ వార్షిక ధ్రువీకరణ పత్రాలు జనవరి 1, 2025 నుండి సమర్పిం చవలెనని, అంతకు ముందుగా సమర్పించినవి పరిగణనలోకి తీసుకోబడవని తెలిపారు. కావున పింఛను దారులు విధిగా జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 మధ్యలో సమర్పించాలన్నారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బందులు ఉన్నచో, పింఛనుదారులు సంబంధిత ఖజానా అధికారుల దృష్టికి తీసుకుని రావచ్చునని ఆయన తెలిపారు.

# స్వల్ప అస్వస్థతకు గురైన 9 మంది బాలికలు క్షేమం

– ఘటనపై స్పందించిన జిల్లా యంత్రాంగం – కొనసాగుతున్న విచారణ



**దెందులూరు,మేజర్ న్యూస్:** దెందులూరు మండలం గోపన్నపాలెం యంపిపి పాఠశాలలో బుధవారం స్వల్ప అస్వస్థతకు గురైన 9మంది బాలికలు క్షేమంగా ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. సంఘటన జరిగిన సమాచారం తెలియగానే జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే జిల్లా వైద్య అధికారిని డా.ఏస్.శర్మిష్ట, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, తహశీల్దారు సుమతి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ బాలికలకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. తొలుత బాలికలను గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్య చికిత్స వైద్య బృందం అందించారు. అనంతరం వారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే గోపన్నపాలెం ఆరోగ్య కేంద్రంలో బాలికలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పరామర్శించి వారికి మరింత మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోమన్నారు. ఈ సంఘటనపై ఇప్పటికే ఇన్చార్జి ప్రధానోపాధ్యాయరాలికి షోకాజ్ నోటీస్ కూడా జారీ చేయడం జరిగిందని డిఇఓ వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకునేందుకు విచారణ కొనసాగుతుందని, విచారణ పూర్తిచేసిన వెంటనే జిల్లా కలెక్టర్ వారికి నివేదిక సమర్పించడం జరుగుతుందని డిఇఓ తెలిపారు.

# డ్రైవింగ్ లైసెన్స్‌ల కొరకు దళారుల ఎవ్వరిని ఆశ్రయించవద్దు

– ఉప రవాణా కమీషనరు కరీమ్ వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** డ్రైవింగ్ లైసెన్స్ ల కొరకు దళారుల ఎవ్వరిని ఆశ్రయించవద్దని ఏలూరు జిల్లా ఉప రవాణా కమీషనరు కరీమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దళారుల వ్యవస్థ నిర్మూలించి రవాణా శాఖ సేవలను పౌరులకు మరింత చేరువచేసే ఉద్దేశ్యంతో 2018వ సంవత్సరంలోనే ప్రభుత్వం లెర్నింగ్ లైసెన్స్, ఏఫ్టిఎల్, ఎఫ్సీ, పర్మింట్ తదితర 83 సేవలను ఆన్ లైన్ విధానంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

ఈ విధానం ద్వారా పౌరులు సిఎస్ సి సెంటర్లు మరియు ఇ-సేవల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన రుసుం మాత్రమే చెల్లించి రవాణా సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.వాహనాలకు సంబంధించి www.vahan. parivahan.gov.in డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించి www.sarathi. parivahan.gov.in వెబ్ సైట్ల ద్వారా తమ మొబైల్ ఫోన్, కంప్యూటర్లను వినియోగించుకొని పౌరులు రవాణా సేవలు పొందవచ్చున్నారు. అవగాహన లేని వారికి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పౌర సమాచారం కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నామని ఎవరికైనా రవాణా సేవలను పొందుటలో ఇబ్బందులు కలిగిన ఎడల ఆర్టీవో లేదా డిటిసి మొబైల్ ఫోన్ నెంబర్లకు (9154294210, 9154294105) పోన్ చేసి కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చున్నారు. లెర్నింగ్ లైసెన్స్ పరీక్షలో 10 నిమిషాల సమయంలో 20 ప్రశ్నలలో 12 వాటికి సరైన సమాధానం ఇచ్చిన వారు ఉత్తీర్ణులు అవుతారని నెలరోజుల తర్వాత ఆన్ లైన్ లో రుసుము చెల్లించి వాహనంతో టెస్ట్ ట్రాక్ కు వెళ్లి పర్మినెంట్ లైసెన్స్ లు పొందవచ్చని, డ్రైవింగ్ లైసెన్స్ ల కొరకు దళారులను ఆశ్రయించవద్దని ఆయన తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు లంక



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పదవి చేపట్టిన నుండి మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీకి ఎంతో సేవ చేస్తున్నటువంటి లంక సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను ప్రతి గ్రామంలోనూ కేకులు కట్ చేసి ఘనంగా జరిపారు.అలాగే స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు గురువారం సాయంత్రం ఇమ్మడి రత్నాజీ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.అనంతరం విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోలిన శ్రీను, మద్రాస్ రాము, మాజీ జెడ్పిటిసి వీరాస్వామి చౌదరి,మాజీ యమ్ పి పి యేపూరి దాలయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు నరం త్రిమూర్తులు, గువ్వల మావుళ్ళరావు,మటపర్తి రుపేష్ కుమార్, మండల బీసీ నాయకులు మిడత రామకృష్ణ, బొట్ట సాయి, ఏపూరి కిషోర్, కనగార్ల ఉమామహేశ్వర రావు,వీసం నాగబాబు,గుర్రాల వెంకట్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# దివ్యాంగుల పాఠశాలలను సందర్శించిన న్యాయ సేవాధికారి






పాలకొల్లు,మేజర్‌న్యూస్: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ హనుమాన్ జంక్షన్ ఏపూరిలోని ఆదిత్య, ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వికలాంగుల పాఠశాలలలో విద్యార్థులకు ఆరోగ్య, మానసిక పరిస్థితులు పైన పర్యవేక్షించి వారికి వైద్య సదుపాయాలు అందజేయాలని ఉద్దేశ్యముతో గురువారం ఈరెండు సంస్థలలో బాల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు సరఫరా చేయటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పిడి పి పద్మావతి ఏపీఓ రాజశేఖర్, ఆశ్రమం హాస్పిటల్స్ సీఈవో హనుమంతరావు, ఆశాజ్యోతి ప్రిన్సిపల్ మాధవి లత ఆదిత్య వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రమణ

## శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన





ఏలూరు,మేజర్ న్యూస్: శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం (పవర్ పేట శివాలయం) లో గురువారం ప్రశాంత్ రియల్ ఎస్టేట్స్ అధినేత ఎస్ ఎం ఆర్ పెదబాబు-నూర్జహాన్ దంపతులు వారి కుటుంబ సభ్యులచే లక్ష బిల్వార్చన కుంకుమార్చన పూజ కార్యక్రమాలు అర్చకులు రవి ఆధ్వర్యంలో జరిగాయి.అత్యంత వైభవంగా,కన్నుల పండుగగా ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయంగా జరిగాయి నగరం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో శివాలయం కిక్కిరిసిపోయి శివనామస్మరణలతో మారు మోగిపోయింది.

## నేడు శనివారపుపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక శనివారపుపేట సబ్ స్టేషన్ పరిధిలోని శనివారపుపేట ప్రాంతాలకు వార్షిక మరమ్మత్తుల నిమిత్తం కరెంట్ 22వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు ఆపరేషన్ ఏలూరు కె.ఎం. అంబేద్కర్ గురువారం తెలిపారు. కావున ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

## గస్తీ చర్యలు చేపట్టిన అభయ రక్షక మహిళా దళ సభ్యులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా నూజివీడు, జంగారెడ్డిగూడెం ,పోల వరం సబ్ డివిజన్లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు చర్యలు చేపట్టారు. మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీని నిర్వహించిన అన్ని పోలీస్ స్టేషన్ అభయ మహిళా రక్షక దళ సభ్యులు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కాంతి ప్రియ,సిబ్బందితో కలిసి నిర్వహించారు.

## రాజుపాలెంలో పేకాట శిబిరంపై దాడి : ఐదుగురి అరెస్టు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్ :** భీమడోలు ఇన్స్పెక్టర్ యు. జే. విల్సన్ ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల ఎస్సై , భీమడోలు ఎస్సై ద్వారకాతిరుమల మండలం రాజుపాలెం లో పేకాట శిబిరం పై వారి సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 3 లక్షల 60వేల 500 రూపాయలు నగదు, ఒక కారు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు. వారిపై ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా ద్వారకాతిరుమలఎస్ఐ సుధీర్ మాట్లాడుతూ ద్వారకాతిరుమల మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మండలంలో ఎవరైనా పేకాటలో కోడిపందాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని, పేకాట కోడిపందాల సమాచారాన్ని ప్రజలు ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796653 గాని డయల్ 112కు గాని ఫోన్ చేసి సమాచారాన్ని అందించిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అని ఎస్సై తెలియచేశారు.

# వేగవంతంగా ఆపార్ నమోదు ప్రక్రియ






## – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్న్యూస్:** ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరూ మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు అడ్మిన్ సెక్రటరీలతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆపార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకటవ సంవత్సరం నుండి అంగన్వాడి పిల్లలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలు, ప్రైవేట్ పాఠశాలలు ఆపార్ ప్రక్రియను నమోదును నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నమోదు ప్రక్రియ వెనుకబడి ఉన్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లాలో 2.47 లక్షల మంది బ్యాంకు ఖాతాలు కలిగి ఉండగా ఇప్పటివరకు 83 వేల మందికి మాత్రమే ఎన్పిసిఐ బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయ డం జరిగిందని, ఇంకా 1.65 లక్షల మంది బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయవలసి ఉందని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఈవో పిఆర్డిలు బ్యాంకు సిబ్బందితో కోఆర్డినేట్ చేసుకుని ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో 6,46,962 గృహములుకు 3,83,655 జియోట్యాగ్ పూర్తికాగా 2,63,307 పూర్తి చేయవలసి ఉన్నాయనిఅన్నారు. జియోట్యాగ్ పూర్తికానివి పూర్తి చేయాలని ఆదేశించారు. గూగుల్ మీట్లో జిల్లా గ్రామ,వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా లీడ్బ్యాంక్ మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి వి.అరుణ శ్రీ పాల్గొన్నారు.

# సెల్ ఫోన్,ఉంగరం కాజేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు : కేసు నమోదు




ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: మండలంలోని కప్పలగుంట గ్రామ లో గల జాతీయ రహదారిలో ఒక కల్వర్టు వద్ద ప్రక్కన పొలాల్లో దాగి ఉన్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అక్టోబర్ నెల 10వ తేదీన ఆలూరు శాంత కుమార్ అనే వ్యక్తి పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి అతని వద్ద పదివేల రూపాయల నగదు,సెల్ ఫోను,బంగారపు ఉంగరం, బలవంతంగా లాక్కొని కాళ్లు చేతులు కట్టి పొదలలో పడవేసి పారిపోయినట్లుగా ద్వారకా తిరుమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వారిపై ప్రత్యేక నిఘా పెట్టిన ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,ఆదేశాల మేరకు,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె.విల్సన్ ద్వారకాతిరుమల సబ్ ఇన్స్పెక్టర్ టి.సుధీర్,వారి సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులో హైవే రోటరీకి పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు.

వారి వద్ద 5వేలు నగదు, ఒక బంగారపు ఉంగరము,టార్చ్ లైట్, నేరం చేయుటకు ఉపయోగించిన ఏపీ 39 యు క్యు 2652 నెంబర్ గల పాసింజర్ ఆటో స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆర్డీవో రాజును మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పీ శ్రీవేద



నర్సాపురం,మేజర్న్యూస్ : రెండు రోజుల క్రితం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ వేద రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజును సబ్కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందించారు.

గురువారం జరిగిన ఈకార్యక్రమం సందర్భంగా ఆర్డీవోరాజు మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసులు బాధ్యత ఎక్కువగా ఉంటుందని, నర్సాపురం డివిజన్ పరిస్థితులను అవగాహనచేసుకుని ప్రజలకు అత్యు త్తమసేవలు అందించాలని, తద్వారా ప్రజలఆదరాభి మానాలు పొందాలని డిఎస్పీ శ్రీవేదకు ఆర్డీవోరాజు సూచించారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధిపనులు : ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి,మేజర్న్యూస్: ప్రజ సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం గార్లమడుగు పంచాయతీ వెంకట కృష్ణపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ ధర్మారావుకు చెందిన పాడిగేదె అకాల మృత్యువుకు గురికావడంతో ఆసరా కోల్పోయిన బాధితునికి ఎమ్మెల్యే ప్రభాకర్ పాడిగేదె కొనుగోలుకు రూ.60వేలు నగదును సాయంగా అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఐదేళ్ళ అరాచకపాలనా నుంచి విముక్తి పొందిన ప్రజలు ఐదునెలల కాలంలోనే సంక్షేమం రుచిని ఆస్వాదించారన్నారు.

కూటమిఇంటికి పెద్దకొడుకులాగా అందరి బాధ్యతను భుజాన వేసుకుని పేదకుటుంబాలను ఆదుకుంటున్నామని, ప్రతిఒక్కరి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని,ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారని, తదనుగుణంగా బాధ్యతగా ప్రజల బాగోగులు చూస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో "పార్టీ



నాయకులు బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, పెన్బెత్స శివ రామరాజు, జయబాబు. ముప్పాళ్ళ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని కలిసిన మున్సిపల్ కమిషనర్



**నరసాపురం, మేజర్న్యూస్ :** డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి.శ్రీవేదని గురువారం డిఎస్పీ ఆఫీస్లో మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు అల్లూరు విద్యార్థిని లిఖిత ఎంపిక





ముదినేపల్లి,మేజర్న్యూస్ : ముదినేపల్లి మండలం అల్లూరు పి.ఎస్.వి.ఎం జడ్పీ స్కూల్ విద్యార్థిని పంతగాని లిఖిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేముల వెంకటేశ్వరరావు తెలిపారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎస్.పి.ఎస్ హై స్కూల్లో నిర్వహించిన ఖోఖో అండర్ 14 బాలికల విభాగంలో 6వ తరగతి చదువుతున్న లిఖిత ఈనెల 23 నుండి 25వరకు పల్నాడుజిల్లా కారంపూడిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల పాఠశాల హెచ్ఎం శొంఠి రామోజీరావు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ శీలం వెంకటశ్యామల,కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు



**నూజివీడు, మేజర్ న్యూస్ :** శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జాతీయ రాజ్యాంగ దినోత్సము సంధర్భంగా ఈ గురువారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు పి.రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత రాజ్యాంగం రచించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టినది అని తెలిపారు. భారత రాజ్యాంగం 395 ప్రకరణములు 9 షెడ్యూల్స్తో రూపొందించడం జరిగినది అని తెలియచేశారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన పోటీల్లో భాగంగా వ్యాసరచనలో ప్రథమ బహుమతి బూరుగు హాసిని, ద్వితీయ బహుమతి పల్లెపాము నాగాంజలి , తృతీయ బహుమతి ధనలక్ష్మి వకృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి కందుల ఉమాశ్రీ, ద్వితీయ బహుమతి వేముల దివ్వరాణి , తృతీయ బహుమతి నందేటి రుచిత, క్విజ్లో దివ్యరాణి, సాయి హర్ష ,హాసిని, ఉమశ్రీ, నాగజ్యోత్స్న విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఛైర్మన్ భావిశెట్టి వీరయ్య, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు జల్దు లక్ష్మి, మల్లేశ్వరి, విఠల్ బాబు, మోహన్ రావు, బాలు, సాకారవి, కృష్ణవేణి, కోటేశ్వరమ్మ ,సౌజన్య, మనోహరం, విజయలక్ష్మి, రాధిక నాన్ టీచింగ్ సిబ్బంది వరలక్ష్మి, రంగారావు,నారాయణ పాల్గొన్నారు.